
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నంద్యాల 5
జిల్లా వార్తలు
గురువారం 27 నవంబరు 2025



నంద్యాలలో హార్టికల్చర్ హబ్



ఎండల తీవ్రత, తక్కువ వర్షపాతం, నీటి కొరత ఎదుర్కొంటున్న ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక చర్యలు చేపట్టాయి. నంద్యాల జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ మేరకు అధికారులు మొక్క నాటినప్పటి నుంచి పంట మార్కెటింగ్ చేసే వరకు రైతుకు ఊతంగా ఉండేలా ప్రణాళికలను సిద్ధం చేశారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు రూ.9వేల కోట్లు కేటాయించగా నంద్యాల జిల్లాకు పెద్ద ఎత్తున ప్రాధాన్యతనిచ్చేలా ఉద్యాన పంటల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాను 12 హార్టి కల్చర్ క్లస్టర్‌గా విభజించి మండలాల వారీగా పంటల ప్రణాళికలు తయారు చేశారు.

● నంద్యాల ఎడ్యుకేషన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి)

- జిల్లా అభివృద్ధికి రూ.641కోట్లతో ప్రతిపాదనలు
- ఉద్యానపంటల్లో పురోగతికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

రూ.641 కోట్లతో ప్రతిపాదనలు

నంద్యాల జిల్లాకు రూ.641 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి నివేదించారు. అందులో హార్టికల్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు, ప్యాక్‌హౌస్, కోల్డ్ స్టోరేజి హబ్‌లు, మినీ ప్రాసెసింగ్ యూనిట్‌లు, ఈ మార్కెట్ ప్లాట్‌ఫాం, క్లస్టర్ ఫార్మింగ్ విధానం, మొబైల్ సాంకేతిక సేవల వంటి అధునాతన విధానాలతో ప్రతిపాదనలు తయారు చేశారు. వాటికి ప్రభుత్వం ఆమోదం తెలపాల్సి వుంది. హార్టికల్చర్ ప్రోత్సాహక చర్యల వల్ల జిల్లా వ్యవసాయం కొత్త దిశగా ప్రయాణించే అవకాశాలున్నాయి. స్థిర ఆదాయం, తక్కువ నీటితో అధిక లాభాలే లక్ష్యంగా రైతులు తోట పంటల వైపు మళ్లే విధంగా ప్రోత్సహించేలా ప్రణాళికలు చేపట్టారు.

అరటి రైతుకు మహర్దశ



సుగంధం అరటి

జిల్లాలో మిరప, టమోటా, ఉల్లి పంటలతో పాటు అరటి పంట అత్యధికంగా సాగవుతోంది. కాని సరైన మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడంతో రైతులు దళారుల చేతుల్లో నలిగి తీవ్రంగా నష్టపోతున్నారు. స్వయానా మార్కెటింగ్ చేసుకోలేక పొలాల వద్దనే వ్యాపారులకు అమ్మేస్తున్నారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి మార్కెట్ ఒడుదొడుకుల పేరుతో రైతుల కష్టాన్ని దోచేస్తున్నారు. జిల్లాలో 12,125 ఎకరాల్లో అరటి సాగవుతుండగా అందులో సుగంధం అరటి 6100 ఎకరాలు, పచ్చఅరటి(జీ9రకం) 6025 ఎకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. సుగంధం అరటి అధికంగా మహానంది, శిరువెళ్ల, ప్యాపిలి మండలాల్లో సాగు చేస్తుండగా, పచ్చఅరటి చాగలమర్రి, ప్యాపిలి, డోన్ ప్రాంతాల్లో సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం పచ్చఅరటి మహారాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున దిగుమతి కావడంతో ధర అమాంతంగా పడిపోయింది. పచ్చఅరటి ధాటికి సుగంధం అరటి ధర కూడా నేలచూపు చూసింది. దీంతో రైతులు తీ వ్రంగా నష్టపోయారు. అరటి రైతుల కష్టాలను గమనించిన ప్రభుత్వం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చి రైతు లకు నాణ్యమైన అరటి పిలకలను అందించి, వాటిని నిరం తరం అధికారులు పర్యవేక్షిస్తూ రైతులకు అండగా ఉండేలా ప్రణాళికలు రూపొందించారు. మార్కెటింగ్‌కు రైళ్లు ఇతర రవాణా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం



జిల్లాను హార్టికల్చర్‌లో అభివృద్ధి చేయడానికి రాయలసీమ హార్టికల్చర్ పథకం కింద ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి నివేదించాం. అరటి, మిరప, టమోటా, ఉల్లి, పూల పంటలతో పాటు అన్ని ఉద్యాన పంటల అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాం. వచ్చే ఐదేళ్లలో అన్ని ఉద్యాన పంటలను అభివృద్ధి చేస్తూ రైతులకు అన్ని విధాలుగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

● నాగరాజు, జిల్లా ఉద్యానశాఖ అధికారి



ఉల్లి సాగు

తూకాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు

● తూనికలు, కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్



బంగారు దుకాణంలో తూకాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

చాగలమర్రి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బంగారు దుకాణాల్లో నిర్వాహకులు తూకాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని తూనికలు, కొలతలశాఖ జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ జిలాన్‌బాషా తెలిపారు. బుధవారం చాగలమర్రిలోని బంగారు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్ర లేకుండా కాటాలు వాడుతున్న 10 దుకాణదారులపై కేసు నమోదు చేశామన్నారు. రూ.30వేల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది కాటాలు రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించారు. తూకాల్లో తేడాలు వచ్చినట్లు ఫిర్యాదులు వస్తే ఆ దుకాణాన్ని సీజ్ చేస్తామన్నారు. నంద్యాల, డోన్ ఎస్ఐలు అనిత, నాగరాజు, టెక్నికల్ హెచ్‌సీ హనుమాన్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేను త్వరగా పూర్తి చేయండి

హౌసింగ్ పీడీ హరిగోపాల్



ఓబులంపల్లెలో ఆవాస్ సర్వేను తనిఖీ చేస్తున్న పీడీ హరిగోపాల్

ఆళ్లగడ్డ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన ఆవాస్ యాప్ సర్వేను త్వరగా పూర్తిచేయాలని హౌసింగ్ పీడీ హరిగోపాల్ ఆదేశించారు. బుధవారం మండలంలోని ఓబులంపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న ఆవాస్ యాప్ సర్వేను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హులైన లబ్దిదారులను గుర్తించి ఈనెల 30లోగా ఆవాస్ యాప్ నందు నమోదు చేయాలన్నారు. ఈ నెల చివరి నాటికి వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, హౌసింగ్ అధికారులు వెంకటరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

● ఎస్పీ సునీల్ షెరాన్



నివాళి అర్పిస్తున్న ఎస్పీ, పోలీసు సిబ్బంది

నంద్యాల టౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎస్పీ సునీల్ షెరాన్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం ఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజం కోసం కృషి చేయాలన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు దక్కాయన్నారు. రాజ్యాంగం విలువలను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు ప్రమోద్‌కుమార్, రామాంజినాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

● డీఆర్వో రాంనాయక్



నివాళులర్పిస్తున్న డీఆర్వో తదితరులు

నంద్యాల నూనెపల్లె, నవంబరు26(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా రెవెన్యూ అధికారి రాంనాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 26న ప్రజలందరి తరుపున రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిందన్నారు. రాజ్యాంగంలోని దీప్తికను ప్రతి ఒక్కరు చదివి అర్థం చేసుకుని ప్రజాస్వామ్యంలో పాల్గొనాలన్నారు. భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనం రాజ్యాంగం అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా డీఆర్వోతో పాటు కలెక్టరేట్ సిబ్బంది అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కొలనుభారతికి మహర్దశ

- ఆలయ దత్తతకు శ్రీశైల దేవస్థానం సిద్ధం
- డిసెంబరులో ఆధీనంలోకి తీసుకునేందుకు కసరత్తు

6



టమోటా రైతుల్లో ఆనందం

- పెరిగిన ధరలు
- రూ.1000 పలుకుతున్న 25 కేజీల బాక్స్
- బహిరంగ మార్కెట్లో కిలో రూ.60 దాటిన ధర

కొలిమిగుండ్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : టమోటా రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. వారం పది రోజులుగా ధరలు పెరుగుతున్నాయి. గత నెల, 15 రోజుల క్రితం వరకు టమోటా రూ.1 కూడా పలకలేదు. కోత కూలీలు కూడా లభించక పోవడంతో టమోటాలు రోడ్డుపైనే పారబోసే పరిస్థితులు నెలకొన్నాయి. ఎకరాకు రూ.50వేలకు పైగా పెట్టుబడులు పెట్టి సాగుచేసిన టమోటా అన్నదాతలకు ఆవేదనే మిగిల్చిందని వాపోయారు. పది రోజుల్లోనే టమోటా ధరల్లో స్పష్టమైన మార్పులు జరిగాయి. 25కేజీల బాక్సు రూ.400, 500 నుంచి క్రమంగా పెరుగుతూ రూ.1000 వరకూ చేరుకోవడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ మార్కెట్లో టమోటా కిలో ధర రూ.60కి పైబడి పలుకుతోంది. ప్రభుత్వం చర్యలు చేపట్టి స్థిరమైన ధరలు కొనసాగేలా చూడాలని రైతన్నలు కోరుతున్నారు. కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలు, మొంథా తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతినడం, దిగుబడి తగ్గిపోవడంతోనే ధరలు పెరుగుతున్నట్లు వ్యాపారులు పేర్కొం టున్నారు.



మార్కెట్లో విక్రయానికి సిద్ధంగా ఉన్న టమోట

ప్లాస్టిక్ వాడితే లైసెన్సు రద్దు

● శ్రీశైలంలో వ్యాపారులకు ఈవో హెచ్చరిక

శ్రీశైలం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల మహా క్షేత్ర పరిధిలో పర్యావరణ పరిరక్షణ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వాడితే వ్యాపారాల లైసెన్స్ రద్దు చేస్తామని ఈవో శ్రీనివాసరావు హెచ్చరించారు. శ్రీశైలంలోని మల్లికార్జున కల్యాణ మండపంలో బుధవారం వ్యాపార సంఘాలు, సత్ర నిర్వాహకులు, తోపుడుబండ్ల చిరు వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిలిపివేయమని పలుమార్లు అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొందరు నిబంధనలు అతిక్రమిస్తున్నారని చెప్పారు. దేవస్థానం నిర్ణీత ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించకుండా ప్లాస్టిక్ వాడకం కొనసాగించే వ్యాపారాల లైసెన్సులను పూర్తిగా రద్దు చేస్తామని ఈవో చెప్పారు. జ్యూట్ బ్యాగులు, బట్ట సంచులు, కాగితం కవర్లు వంటి వాటిని యాత్రికుల అవసరాలకు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అదే విధంగా దేవస్థానం లడ్డూ విక్రయాలకు వినియోగించే డీఆర్‌డీవో బయో కంపోస్టబుల్ కవర్లు కూడా వినియోగించుకోవచ్చునని ఆలయ అధికారులు తలిపారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వ్యాపారులకు సూచనలిస్తున్న ఈవో

శ్రీశైలంలో స్కంద షష్ఠి

శ్రీశైలం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మార్గశిర శుద్ధ స్కందషష్ఠి పర్వదినం సందర్భంగా ప్రధానాలయ ప్రాంగణంలోని ఉపాలయంలో కొలువైఉన్న కుమారస్వామికి బుధవారం షోడశోపచార పూజాక్రతువుల్లో భాగంగా అభిషేకాలు, అర్చనలు చేశారు. వేదపండితులు మహా సంకల్పాన్ని పఠించి సుబ్రహ్మణ్య హోమం జరిపించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు పరోక్షసేవలో స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. సాక్షి గణపతిస్వామికి, జ్వాలా వీరభద్ర స్వామికి అభిషేకాలు అర్చనలు చేశారు.



సుబ్రహ్మణ్యస్వామికి పూర్ణాహుతి సమర్పిస్తున్న ఈవో, అర్చకులు



పూజలందుకున్న కుమారస్వామి

ఆర్‌యూలో ప్రొఫెసర్లకు పాలనా బాధ్యతలు

కర్నూలు అర్బన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి):రాయలసీమ యూనివర్సిటీలో కొందరు ప్రొఫెసర్లకు బాధ్యతలు పాలనాపరమైన అప్పగిస్తూ ఉపకులపతి వి. వెంకట బసవరావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొఫెసర్ ఎన్ టీకే నాయక్‌కు స్టూడెంట్ వెల్ఫేర్ డీన్, సీవీ క్రిష్ణారెడ్డికి అకడమిక్ డీన్, సీ విశ్వనాథరెడ్డికి ప్రిన్సిపాల్, చీఫ్ వార్డెన్, పి. వెంకటసుందరానంద పుచ్చాకు ప్రిన్సిపాల్ సీఈ, అడిషనల్ వార్డెన్ గా, ఆర్ భరత్ కుమార్‌కు డీన్ ఆఫ్ అకడమిక్ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు.

రీ సర్వే సమస్యల పరిష్కారానికి చర్యలు: జేసీ



గోస్పాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రీ సర్వే ద్వారా ఉత్పన్నమైన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ చెప్పారు. మండలంలోని జిల్లెల్ల గ్రామంలో బుధవారం భూ రీ సర్వే సమస్యలపై జేసీ గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2023-24లో జరిగిన రీ సర్వేలో చాలా గ్రామాల్లో సమస్యలు తలెత్తాయన్నారు. అలాగే జిల్లెల్ల గ్రామంలో కొంతమంది రైతులకు జాయింట్ ఎల్‌పీలు పడ్డాయని, భూ కొలతల్లో తేడాలు, ఒకరి భూమి మరొకరికి కేటాయించడం వంటి సమస్యలు తలెత్తాయన్నారు. ఈ సమస్యలన్నింటినీ ఆర్డీవోలు, తహసీల్దార్లు, సర్వేయర్లు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ సర్వే పక్కాగా, పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. భూ వివాదాలను పరిష్కరించడం సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యాల్లో ఒకటని, ఆ దిశగా సమగ్ర సర్వేను నిర్దేశించుకున్న సమయంలోగా తప్పులేకుండా పూర్తి చేయాలని సూచించారు. రీ సర్వే పనులు పక్కాగా చేయకపోతే రెండోసారి చేయాల్సివస్తుందని, రీ సర్వేకు సంబంధించిన ప్రతి పని జాగ్రత్తగా పరిశీలించి చేయాలని సూచించారు. జిల్లెల్ల గ్రామంలో రీ సర్వేలో ఎంతమంది రైతులకు భూ సమస్యలు వచ్చాయో నివేదిక తయారు చేసి ఇవ్వాలన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని, ఆందోళన చెందవద్దని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, తహసీల్దార్ షేక్ మొహిద్దీన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

● సమగ్ర శిక్ష విలీన విద్య సమన్వయకర్త జగన్మోహన్‌రెడ్డి

డోన్ రూరల్, నవంబరు 26 (ఆంధ్రజోతి): ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని సమగ్ర శిక్ష విలీన విద్య జిల్లా సమన్వయకర్త జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డోన్ నియోజకవర్గంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత సహాయ ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. సమగ్ర శిక్ష ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త ప్రసన్న కుమార్ మాట్లాడుతూ వైకల్యంతో సంబంధం లేకుండా బడీడు పిల్లలు బడికి రావాలని కోరారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన శిబిరంలో డాక్టర్లు కుమారి, ప్రియవర్మ, తివారి పర్యవేక్షణలో నిర్ధారణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రభాకర్, రఘునాయక్, స్పెషల్ ఎడ్యుకేటర్స్ సహిత, ఉపాధ్యాయులు, ఫిజియోథెరపిస్టులు, వలంటీర్లు (ఆయాలు) పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా సమగ్ర శిక్ష విలీన విద్య సమన్వయకర్త జగన్మోహన్ రెడ్డి

కొలనుభారతికి మహర్దశ

- ఆలయ దత్తతకు శ్రీశైల దేవస్థానం సిద్ధం
- క్షేత్ర స్థితిగతులను పరిశీలించిన అధికారుల బృందం
- డిసెంబరులో ఆధీనంలో తీసుకునేందుకు కసరత్తు


కొలనుభారతి క్షేత్రం



ఆత్మకూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే ఏకైక సరస్వతీ ఆలయంగా పేరుగాంచిన కొలనుభారతి క్షేత్రానికి మహర్దశ పట్టనుంది. ఈక్షేత్రాన్ని శ్రీశైల క్షేత్ర పరిధిలోకి చేర్చి అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. గత నెలలో ఉత్తర్వులు జారీ చేసింది. ఈక్రమంలోనే ఈనెల 19వ తేదీన శ్రీశైలంలో జరిగిన ట్రస్టు బోర్డు కమిటీ సమావేశంలో కొలనుభారతి క్షేత్రాన్ని దత్తతకు తీసుకుని అభివృద్ధి చేయాలని తీర్మానించారు.

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు..

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొలనుభారతి క్షేత్రాన్ని శ్రీశైల దేవస్థానం ఆధీనంలోకి తీసుకునేందుకు అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. తొలుత మూడేళ్ల పాటు కొలనుభారతిని అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత అప్పటి పరిస్థితులను బట్టి గడువు పెంచనున్నట్లు తెలిసింది. భక్తులకు కావాల్సిన ప్రాథమిక అవసరాలు, దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆలయంలో జరపాల్సిన పూజలపైకొలనుభారతి ఆలయ అధికారులతో చర్చించినట్లు తెలిసింది. త్వరలో శ్రీశైల దేవస్థానం ఈవో శ్రీనివాసరావు కూడా ఈ ఆలయాన్ని సందర్శించనున్నారు.

వైదిక కమిటీ సూచనల మేరకు..

వైదిక కమిటీ సూచనల మేరకు డిసెంబరులోనే ఒక మంచిరోజును నిర్ణయించి కొలనుభారతిని తమ ఆధీనంలోకి తీసుకోవాలని శ్రీశైల దేవస్థానం అధికారులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆలయ భూములు, వెండి, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లను స్వాధీనం చేసుకోనున్నారు. శ్రీశైల దేవస్థానం నుంచి సూపరింటెండెంట్ స్థాయి అధికారితో పాటు సహాయ సిబ్బందిని నియమించనున్నారు. అర్చకులను అందుబాటులో ఉంచి ధూపదీప కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోనున్నారు. శ్రీశైలం దేవస్థాన వెబ్‌సైట్‌లో సైతం కొలనుభారతి ఆలయాన్ని చేర్చి అక్కడి అర్జిత సేవలను భక్తులకు అందుబాటులో ఉంచనున్నారు.

అడుగడుగునా అవకతవకలు..

కొలనుభారతి క్షేత్రంలో అడుగడుగునా అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇంతకాలం ఈ ఆలయానికి రెగ్యులర్ ఈవో నియామకం లేకపోవడంతో పర్యవేక్షణ కొరవడింది. ఇక్కడి పురోహితులు ఇష్టారాజ్యంగా ప్రవర్తించినట్లు విమర్శలున్నాయి. వసంత పంచమి రోజున ఇక్కడ అక్షరాభ్యాసం సామగ్రి అమ్మకాల పేరిట జరిగే దందా అంతాఇంతా కాదు.


క్షేత్రంలోని సప్తశివాలయాలు



ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు..

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొలనుభారతి క్షేత్రాన్ని శ్రీశైల దేవస్థానం తరపున అభివృద్ధి చేసేందుకు నిర్ణయించాం. డిసెంబరు నెలలో వైదిక కమిటీ సూచనల ప్రకారం కొలనుభారతి ఆలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంటాం. క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం.

● శ్రీనివాసరావు, ఈవో, శ్రీశైల దేవస్థానం

అభివృద్ధికి కృషి చేస్తాం



టీటీడీ తరుపున ఒంటిమిట్టను ఏవిధంగా అభివృద్ధి చేస్తున్నారో అదే తరహాలో శ్రీశైల దేవస్థానం తరపున కొలనుభారతి క్షేత్ర అభివృద్ధికి కృషి చేస్తాం. అర్చకులను నియమించి అమ్మవారి ఆలయంలో శాస్త్రబద్ధంగా పూజా క్రతువులు జరిగేలా చొరవ తీసుకుంటాం.

● రమేశ్ నాయుడు, ట్రస్టు బోర్డు చైర్మన్, శ్రీశైల దేవస్థానం

పత్తి రైతులకు అనుకూలంగా వ్యవహరించండి

జేసీ నూరుల్ ఖమర్ ఆదేశం


పత్తి రైతుతో మాట్లాడుతున్న జేసీ నూరుల్ ఖమర్

ఆదోని, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పత్తి రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వారికి అనుకూలంగా వ్యవహరించి పత్తి కొనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మిల్లు యాజమాన్యాలను కోరారు. జేసీ బుధవారం సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ఐరతులో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది అకాల వర్షాల వల్ల రైతులు దాదాపు అన్ని పంటల్లోనూ నష్టపోయారని, అందులో పత్తి కూడా ఉందన్నారు. ఈ విషయాన్ని గ్రహించి ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులను అర్థం చేసుకుని వారి పత్తి పంటను కొనుగోలు చేయాలని సీసీఐ అధికారులను కోరారు.

నిరాకరించిన పత్తి పరిశీలన

కొనుగోలు సందర్భంగా సీసీఐ అధికారులు నిరాకరించిన రంగుమారిన, తేమ చేరిన పత్తిని మిల్లు యాజమాన్యం జేసీకి చూపించింది. సీసీఐ వారు నిరాకరించిన ఈ పత్తిని మిల్లు యజమానులు తప్పకుండా మంచి ధర ఇచ్చి కొనుగోలు చేయాలని, రైతులను ఏ విధంగానూ ఇబ్బంది పెట్ట వద్దని జేసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ కొండయ్య, ఇన్‌చార్జి తహసీల్దార్ బాబు, మార్కెట్‌యార్డు సెక్రటరీ గోవిందప్ప పాల్గొన్నారు.

డాక్టర్ అనూరాధకు గోపాలరత్న అవార్డు

- ఢిల్లీలో కేంద్రమంత్రి చేతుల మీదుగా అందుకున్న చింతకుంట జేవీవో
- జాతీయ స్థాయిలో గోపవరం గోశాలకు గుర్తింపు
- అనూహ్యంగా చేజారిన మరో అవార్డు


అవార్డు అందుకుంటున్న జూనియర్ వెటర్నరీ అధికారి అనూరాధ

నంద్యాల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కృత్రిమ గర్భధారణ విభాగంలో విశేష సేవలందించిన గోస్పాడు మండలం చింతకుంట జూనియర్ వెటర్నరీ అధికారి (జేవీవో) చాకలి అనూరాధకు ఢిల్లీలో నిర్వహించిన జాతీయ పాల దినోత్సవంలో భాగంగా కేంద్ర పశు సంవర్ధకశాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్ చేతుల మీదుగా బుధవారం జాతీయ గోపాలరత్న-2025 అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. భవిష్యత్‌లో మరింత మెరుగ్గా సేవలందించి పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి ఆమె తెలియజేశారు.

జాతీయ స్థాయిలో గోశాలకు గుర్తింపు

ప్రతి ఏడాది కేంద్ర ప్రభుత్వం మూడు కేటగిరీల కింద జాతీయ గోపాలరత్న అవార్డులను ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లాలోని మహానంది మండలం గోపవరం గ్రామంలో డాక్టర్ ఉదయగిరి శేషఫణి తమ గోశాల.. డెయిరీ ఫామ్ పరంగా.. మూడు కేటగిరిల్లో ఒకటైన ఉత్తమ డెయిరీ ఫార్మర్ విభాగం కింద దరఖాస్తు చేశారు. అయితే దేశ వ్యాప్తంగా ఇదే అవార్డుకు సుమారు వేల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిసింది. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాతీయ స్థాయిలో మొదటి 20 ఉత్తమ డెయిరీ ఫార్మర్స్‌ను ఎంపిక చేశారు. ఈ 20 మందిలో ఆంధ్రప్రదేశ్ నుంచి కేవలం డాక్టర్ ఉదయగిరి శేషఫణి మాత్రమే ఉన్నారు. ఎన్‌డీడీబీ ఆఫీసర్లు సదరు 20 ఉత్తమ డైరీ ఫార్మర్స్ క్షేత్రస్థాయిలో ఆయా వారి గోశాల, డైరీ ఫాంలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా వాటికి సంబంధించిన సమగ్ర నివేదికలను ఇటీవల డీఏహెచ్‌డీ (డిపార్ట్‌మెంట్ అనిమల్ హస్బెండరీ అండ్ డెయిరీంగ్)కు అందజేశారు.

అనూహ్యంగా చేజారిన అవార్డు

మొదటి మూడు అవార్డులకు ముగ్గుర్ని ఎంపిక చేయడంలో అనుహ్యమైన నిర్ణయం తీసుకుకోవడంతో డాక్టర్ ఉదయగిరి శేషఫణికి అవార్డు చేజారినట్లైంది. విశ్వసనీయ సమాచారం మేరకు.. బ్రీడ్ మల్టిప్లికేషన్ ఫామ్(బీఎంఎఫ్) లబ్ధిదారులను సదరు అవార్డులకు అర్హులు కాదని చివరి సమయంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతో డాక్టర్ ఉదయగిరి శేషఫణి సదరు బీఎంఎఫ్ లబ్ధిదారుడు కావడంతో అవార్డు జాబితాలో నుంచి వైదొలిగినట్లైంది. దీంతో ఏపీకి చెందిన డాక్టర్‌కు జాతీయ స్థాయిలో గోపాలరత్న అవార్డు చేజారినట్లైంది.

వర్చువల్‌గా 9 బీఎంఎఫ్‌ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం...

జాతీయ పాల దినోత్సవంలో భాగంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర పశుసంవర్ధకశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతులు చేతులు మీదుగా బుధవారం వర్చువల్ విధానంలో దేశవ్యాప్తంగా 100శాతం పూర్తయిన 9 బీఎంఎఫ్‌ల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో రెండు బీఎంఎఫ్‌లను ప్రారంభించడమైంది. ఇందులో గోపవరానికి చెందిన డాక్టర్ ఉదయగిరి శేషఫణి, విజయవాడకు చెందిన రాజీవ్‌కు చెందిన బీఎంఎఫ్‌లకు అవకాశం దక్కినట్లైంది. ఇదిలా ఉండగా.. బీఎంఎఫ్ సబ్సిడీ నిబంధన అమలు చేయకపోతే.. డాక్టర్ ఉదయగిరి శేషఫణి జాతీయ గోపాలరత్న అవార్డు లభించేదని అభిప్రాయం వారి వ్యక్తమైంది.

బీఎంఎఫ్ డెయిరీ రైతులకు వరం..



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీఎంఎఫ్ సబ్సిడీ డెయిరీ రైతులకు వరం లాంటింది. అధిక పాలు ఇచ్చే పశువులను పెంపోందించుకోవచ్చు. జాతీయ గోపాలరత్న అవార్డు కూడా చివరి సమయంలో మాకు చేజారినట్లయింది.

-డాక్టర్ ఉదయగిరి శేషఫణి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026ను పూర్తి చేయాలి


మాట్లాడుతున్న కలెక్టర్ సిరి

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్-2026 ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా ఎలక్టోరల్ అధికారి కలెక్టర్ డా.ఏ. సిరి అధికారులను శిక్షణా కార్యక్రమంలో ఆదేశించారు. బుధవారం ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లులకు చెందిన ఎస్ఐఆర్-2026 శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ రోల్ ప్రకారం ఇప్పుడు అందుబాటులో ఉన్న ఎలక్టోరల్ రోల్‌తో ఓటర్లను మ్యాపింగ్ చేసుకోవాలని ఇందు కోసం బీఎల్వో ప్రతి ఇంటికి కనీసం మూడుసార్లు వెళ్లి నిర్ణీత ఫారంలలో ఓటరు వివరాలు సేకరించుకోవాలని అన్నారు. మరణించిన ఓటరు వివరాలు, అందుబాటులో లేని ఓటర్ల వివరాలు నిర్ణీత పారాలలో సేకరించుకుని నోటీసులు అందజేసి తొలగించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలి


అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగాన్ని అందరూ గౌరవించి, అనుసరించాలని డీఆర్వో వెంకట నారాయణమ్మ పేర్కొన్నారు. బుధవారం డీఆర్వో కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ పౌరులందరికీ రాజ్యాంగం హక్కులు కల్పించిందని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, అనుసరిస్తూ, రాజ్యాంగాన్ని కాపాడుతామని డీఆర్వో అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ప్రకాష్‌బాబు, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో షష్ఠి వేడుకలు


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పాణ్యం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవో రామకృష్ణ ఆధ్వర్యంలో ఉదయం స్వామి జన్మదిన వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. 41 రోజుల మాలధారణ హోమం నిర్వహించి మాల విరమణ చేశారు. ఏఎస్పీ యుగంధర్‌బాబు, ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

యువత సామర్థ్యాలను పెంచేలా మాక్ అసెంబ్లీ

- నంద్యాల జిల్లా పాల్గొన్న ఏడుగురు విద్యార్థులు

నంద్యాల ఎడ్యుకేషన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): యువ సామర్థ్యాలను పెంచేలా మాక్ అసెంబ్లీ నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీలో నంద్యాల జిల్లా నుంచి ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీశాఖ మంత్రిగా నంద్యాల వైఎస్ఆర్‌నగర్ మున్సిపల్ ఉర్దూ పాఠశాల విద్యార్థి మహ్మద్‌నూరుల్లా వ్యవహరించారు. పాణ్యం ఎమ్మెల్యేగా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని అమృతబోస్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా ఏపీఎంఎస్ విద్యార్థి భరత్‌కుమార్, ఆత్మకూరు ఎమ్మెల్యేగా వెంకటాపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థి రాజశేఖర్, నందికొట్కూరు ఎమ్మెల్యేగా పగిడ్యాల మండలం లక్ష్మాపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం విద్యార్థిని సుగుణ, బనగానపల్లె ఎమ్మెల్యేగా జడ్పీ హైస్కూల్ విద్యార్థిని వర్షిత, డోన్ ఎమ్మెల్యేగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యార్థి సునన్న వ్యవహరించారు. తమకు ముఖ్యమంత్రిని దగ్గరగా చూసే అవకాశం రావడం, అసెంబ్లీ ఏ విధంగా నడుస్తుందో ప్రత్యక్షంగా చూడడంతో తాము కూడా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములం అయ్యేవిధంగా స్ఫూర్తి నింపారని విద్యార్థులు కొనియాడారు.


నంద్యాల జిల్లా నుంచి మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులు

మాక్ అసెంబ్లీలో కర్నూలు విద్యార్థులు

ఆలూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీకి కర్నూలు జిల్లా నుంచి 7 అసెంబ్లీ స్థానాల నుంచి 7 మంది విద్యార్థులతో పాటు అదనంగా మరో విద్యార్థిని విద్యాశాఖ అధికారులు ఎంపిక చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మాక్ అసెంబ్లీలో కర్నూలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని డయానా ప్రతిపక్ష హోదాలో కేంద్రం అమలు చేస్తున్న సూర్యఘర్ పథకంలో క్షేత్రస్థాయిలో జరిగే వైఫల్యాలను ఎండగడుతూ మాక్ అసెంబ్లీలో మాట్లాడారు. అలాగే వెల్దుర్తి డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల పదో తరగతి విద్యార్థిని సి.గాయత్రి రాష్ట్ర శిశు సంక్షేమశాఖ మంత్రిగా మాక్ అసెంబ్లీలో అంగన్‌వాడీల పనితీరుపై ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేస్తున్న పథకాలపై స్పష్టంగా వివరించారు. సి.బెళగల్ హైస్కూల్ లోకేశ్వర్‌రెడ్డి స్పీకర్ ఎంపికకు ప్రతిపాదన చేసిన వ్యక్తిగా వ్యవహరించారు. అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా గోరంట్ల గురుకుల పాఠశాల విద్యార్థి పీజీ సాయిమహీధర్ వ్యవహరించారు. విద్యార్థులు రాజకీయ ప్రభుత్వ పరిపాలన, చట్టాలు, పథకాల అమలుపై విద్యార్థులు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించడం అభినందనీయమని, ఇందులో కర్నూలు జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులకు మాక్ అసెంబ్లీలో మాట్లాడేందుకు అవకాశం కల్పించడం అభినదనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌పాల్, గైడ్ టీచర్స్ సుధాకర్‌బాబు, భవానీ తెలిపారు.


మాక్ అసెంబ్లీకి వెళ్లిన కర్నూలు జిల్లా విద్యార్థులు

ఆ చట్టాలను రద్దు చేయాలి


ధర్నా చేస్తున్న నాయకులు

నంద్యాల రూరల్ నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతాంగానికి నష్ట కల్గించే నాలుగు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, ఏసురత్నం డిమాండు చేశారు. బుధవారం పట్టణంలోని కోవెలకుంట్ల జంక్షన్ వద్ద కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వరకు పదర్శన కొనసాగించి అనంతరం డీఆర్వో రామునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. గత ఐదు ఏళ్లుగా డిల్లీలో రైతులందరూ ఆందోళన చేయగా ఆ చట్టాలను రద్దు చేస్తామని రైతులకు పండించిన పంట గిట్టుబాట ధర, కల్పిస్తామని, విద్యుత్తు డిస్కంలు ప్రైవేటీకరణ ఆపేస్తామని చెప్పి పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబా ఫక్రుద్దీన్, లక్ష్మణ్, గౌస్, వెంకటలింగం తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో సీఎంవో పూజలు


వేదపండితుల ఆశీర్వాదం పొందుతున్న సీఎంవో డాక్టర్ శాంతిరామ్

మహానంది, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాంతి రామ్ బుధవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయం ముఖ ద్వారం వద్ద వేదపండితులు స్వాగతం పలికారు. అనంతరం సీఎంవో ప్రధాన ఆలయాల్లో స్వామి, అమ్మవార్లను దర్శించుకొని అభిషేకార్చన పూజలను జరిపారు. కల్యాణమంటపంలో వీరిని వేదపండితులు ఆశీర్వదించారు. శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎల్‌టీ ఆర్ఐ యనిషి శర్మ, కన్సల్టెంట్ సత్యవతి, డీపీఎంవో డీవీ రమణ, ఎంపీహెచ్‌ఈవో ఉసేన్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


న్యూడయాగ్నస్టిక్ బ్లాక్‌లో మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో రిపోర్టుల కోసం బారులు తీరిన రోగులు, సహాయకులు

రిపోర్టుల కోసం పాట్లు

ఈ ఫొటోను చూశారా.. సినిమా టికెట్ల కోసం జనం ఎగబడుతున్నట్లు ఉంది కదూ..! కానే కాదు.. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని వ్యాధి నిర్ధారణ పరీక్షల రిపోర్టులు తీసుకుంటున్న దృశ్యం. కర్నూలు జీజీహెచ్‌కు ప్రతిరోజు ఏడు జిల్లాల నుంచి 3వేల నుంచి 3,500 మంది రోగులు ఓపీ కోసం వస్తుంటారు. ఇందులో 2వేలు మంది రోగులు ఉదయం వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ఆ పరీక్షల రిపోర్టులు ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటలకు న్యూడయాగ్నస్టిక్ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లో రోగులు, ఆయా సహాయకులు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఒక పద్ధతి లేకుండా కొత్త సినిమా టికెట్లు బ్లాక్‌లో అమ్ముతున్న విధంగా పరీక్షల రిపోర్టులను ఆయా రోగులకు సిబ్బంది అందజేస్తారు. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు పంపిణీ చేయడంతో ఓపీ రోగులు ఆందోళన చెందారు. కొత్త కలెక్టర్ అయిన ఈ సమస్యను పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు.

● కర్నూలు హాస్పిటల్, ఆంధ్రజ్యోతి

స్పోర్ట్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తులు

పాణ్యం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏపీ గిరిజన గురుకుల స్పోర్ట్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మేరీసలోమి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి 6 వతరగతిలో ప్రవేశానికి, 7, 8, 9 తరగతుల్లోని బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయనున్నామన్నారు. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని గిరిజన గురుకుల, ప్రభుత్వ, ఆశ్రమ, మినీ గురుకుల పాఠశాలల్లో చదివే ఎస్టీ విద్యార్థినులకు క్రీడా విభాగం ద్వారా ఎంపిక చేస్తారని అన్నారు. 28 వతేదీన ఎంపిక పోటీలు జరుగుతాయని, ఆరు నుంచి తొమ్మిది తరగతుల వరకు చదివే గిరిజన బాలికలు మాత్రమే అర్హులన్నారు. 6 వతరగతిలో 30 సీట్లు, 7 వతరగతిలో 30, 8వ తరగతిలో 26, 9వతరగతిలో 23 ఖాళీలు ఉన్నాయన్నారు. వివరాలకు 7337278997, 9989647238, నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఆ విత్తన కంపెనీని సీజ్ చేయాలి

- నకిలీ వరి విత్తనాలు అంటగట్టిన డీలర్‌పై చర్యలు తీసుకోవాలి
- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో నకిలీ వరి విత్తనాలు సరఫరా చేస్తున్న కంపెనీని సీజ్ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు మండలం నిడ్జూరు గ్రామంలో నకిలీ విత్తనాలు అమ్మిన డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బుధవారం ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో రైతులు దుకాణం వద్ద ధర్నా చేశారు.



విత్తన దుకాణం వద్ద రైతుల నిరసన

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు ఈ వ్యవహారంపై నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని, కంపెనీ యజమానులు డీలర్లతో లాలూచి పడి వారిచ్చిన ముడుపులతో సర్దుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, నిడ్జూరు మాజీ సర్పంచ్ కృష్ణతో పాటు వెంకటేశ్వర్లు, గిడ్డయ్య, శ్రీనివాసులు, అయ్యస్వామి, సోమశేఖర్ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

పెట్రోలు పంపును ఢీకొట్టిన ట్రాక్టరు

- తప్పిన పెను ప్రమాదం

రుద్రవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నరసాపురం గ్రామంలో బుధవారం లక్ష్మీనరసింహ పెట్రోలు బంకులో పెట్రోలు పంపును ట్రాక్టరు ఢీకొంది. ట్రాక్టరు డీజల్ కోసం పెట్రోలు బంకుకు డ్రైవరు తీసుకెళ్లాడు. డ్రైవరు లోబీపీకి గురి కావడంతో ఒక్కసారిగా ట్రాక్టరు పెట్రోలు పంపును ఢీకొంది. పెట్రోలు కోసం వచ్చిన వాహనదారులు వాహనాలు వదిలేసి పరుగులు తీశారు. ఎక్కడ పెట్రోలు పంపు పేలుతుందోనని భయభ్రాంతులకు గురయ్యారు. ట్రాక్టరును తొలగించి పెట్రోలు లీక్ కాకుండా చూడడంతో ప్రమాదం తప్పింది.



పెట్రోలు పంపును ఢీకొట్టిన ట్రాక్టరు

కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి

చాగలమర్రి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నగల్లపాడులో గొర్రెల మందపై బుధవారం కుక్కలు దాడి చేశాయి. ఈదాడిలో 15 గొర్రెలు మృతి చెందగా మరో 15 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. మద్దూరుకి చెందిన నాగేంద్ర సుమారు 100 గొర్రెలను నగల్లపాడు గ్రామ శివారులో మేపుకుంటున్నాడు. గొర్రెల మందపై ఒక్కసారిగా కుక్కలు దాడి చేశాయి. మందలోని 10 గొర్రెలు, 5 గొర్రె పిల్లలు మృతి చెందగా మరో 15 గొర్రెలు గాయపడ్డాయి. పశువైద్యాధికారి రవీంద్రారెడ్డి, సిబ్బంది అక్కడికి చేరుకొని మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. గాయపడ్డ గొర్రెలకు చికిత్సలు చేశారు. పశుబీమా ద్వారా సాయమందించి ఆదుకోవాలని బాధితుడు నాగేంద్ర కోరారు.



గొర్రెలను పరిశీలిస్తున్న పశువైద్యుడు

కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

- ఉమ్మడి జిల్లా అధ్యక్షులకు సహకరిస్తా
- తప్పుడు ప్రచారాలను నమ్మకండి
- ఏఐసీసీ సభ్యుడు లక్ష్మీనరసింహ యాదవ్



మాట్లాడుతున్న లక్ష్మీనరసింహ యాదవ్

కర్నూలు అర్బన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌ను గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే లక్ష్యంగా పని చేస్తానని ఏఐసీసీ సభ్యుడు, కర్నూలు కాంగ్రెస్ ఇన్‌చార్జి జె. లక్ష్మీనరసింహయాదవ్ అన్నారు. బుధవారం నగరంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల జిల్లాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎంపికయ్యే వారికి తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో పార్టీ పటిష్టత కోసం పనిచేస్తానని తెలిపారు. పార్టీ నిర్మాణంలో తన వంతు పాత్ర పోషించి పార్టీకి అండగా నిలవాలనే లక్ష్యంతో పని చేస్తున్నానని తెలిపారు.

హైదరాబాదులో నకిలీ ఐపీఎస్ అధికారి అరెస్టు

- అతడిపై కర్నూలులోనూ పలు ఫిర్యాదులు

కర్నూలు క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాదులో అరెస్టయిన నకిలీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారి శశికాంత్‌పై కర్నూలులోనూ పలు ఫిర్యాదులు ఉన్నాయి. నందికొట్కూరు చెందిన అతడు కర్నూలు సంతోష్‌నగర్‌లో నివాసముండే సమయంలో ఇక్కడ కూడా ఐపీఎస్ అధికారిగా చలామణి అయ్యాడు. కర్నూలు చెందిన ఓ మహిళ కలర్ ల్యాబ్ నిర్వహిస్తోంది. ఆమెకు సంబంధించిన ల్యాబ్‌కు లోన్ చెల్లించకపోవడంతో బ్యాంక్ అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన ల్యాబ్‌ను తెరిపిస్తానని ఆ మహిళ నుంచి సుమారు రూ.13 లక్షల మేర నకిలీ ఐపీఎస్ అధికారి తీసుకుని మోసం చేసి ముఖం చాటేశాడు. బుధవారం హైదరాబాదులో అతడు పట్టుబడ్డాడు. మరోసారి వెలుగులోకి వచ్చింది.

రైతును ఆదుకొనే మాంధన్ యోజన

- అవగాహన లేక అవకాశాన్ని కోల్పోతున్న రైతులు
- తక్కువ ప్రీమియంతో వృద్ధాప్యంలో ఆసరా
- ప్రచారంలోకి రాని కేంద్ర ప్రభుత్వ పథకం



కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆదరణ కోల్పోయి, వృద్ధాప్యంలో కష్టాల్లో ఉన్న రైతులకు అండగా ఉండటానికి కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ మాంధన్ యోజన పథకం తెచ్చింది. అయితే ఈ పథకం గురించి రైతులకు పెద్దగా తెలియదు. చెప్పే వాళ్లు లేరు. గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల సిబ్బందిగానీ, వారానికో, నెలకో గ్రామాలకు వెళ్లే వ్యవసాయ శాఖ అధికారులుగానీ ఈ పథకం గురించి రైతులకు చెబుతున్న పాపాన పోవడం లేదు. రైతులకు ఉపయోగపడే ఈ పథకం గురించి వ్యవసాయ శాఖ అధికారులే గాకుండా అన్ని విభాగాల అధికారులు రైతులకు తెలియచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందిస్తుండగా.. ప్రస్తుతం కేంద్రం ప్రత్యేకంగా కష్టాల్లో రైతుల కోసం ఈ పథకాన్ని అమలులోకి తెచ్చింది.

ప్రీమియం నామ మాత్రమే..

రైతులు తమ వయస్సును బట్టి ప్రతి నెలా రూ.55 నుంచి రూ.200 వరకు ప్రీమియం చెల్లించే వెసలుబాటు ఈ పథకం ద్వారా కల్పించబడింది. దీనికి సమానంగా కేంద్ర ప్రభుత్వం అంతే మొత్తాన్ని జమ చేస్తుంది. 60 ఏళ్ల వరకు ప్రీమియం చెల్లిస్తే.. ఆ తర్వాత ప్రతి నెలా రైతులకు రూ.3వేల పింఛన్ అందుతుంది. రైతు మరణించిన పక్షంలో భార్య లేదా నామినీకి నెలకు రూ.1,500 సాయం అందజేస్తారు. ఈ పథకంలో లబ్ధి పొందాలనుకునే రైతులు తమ గ్రామాల్లోనే రైతు సేవా కేంద్రాల ద్వారా కానీ, పీఎం కిసాన్ పోర్టల్‌లో గానీ దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్ నెంబర్, నామినీ, రైతు బ్యాంకు ఖాతా తదితర వివరాలను అప్‌లోడు చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత పింఛన్‌కార్డు జారీ అవుతుంది. ఆ తర్వాత రైతు ప్రతి నెలా తమకు నిర్దేశించిన ప్రీమియాన్ని బ్యాంకు ఖాతాకు జమ చేయాలి.

ఐదెకరాల్లోపు రైతులే అర్హులు

ఈ పథకానికి 40 ఏళ్లలోపు, ఐదెకరాల్లో వ్యవసాయ భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులే ఈ పథకానికి అర్హులు. భూరికార్డుల్లో పేరుండాలి. రైతు నిర్ణీత ప్రీమియం చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే నేషనల్ పెన్షన్ స్కీమ్, ఈఎస్ఐ, ఈపీఎఫ్‌లో చేరిన వారు పథకానికి అనర్హులు. ప్రభుత్వ ఉద్యోగులు ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, ఆర్థిక స్తోమత ఉన్న వారు, ఇతర సామాజిక భద్రతా పథకాలను పొందుతున్న రైతులకు ఈ పథకం వర్తించదు.

రైతులందరూ ఉపయోగించుకోవాలి



కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల్లో ఈ పథకం ఎంతో ప్రయోజకరమైంది. రైతులకు వయసు మళ్లాక, ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా ఈ పథకం కాపాడుతుంది. ప్రతి రైతు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని కేంద్ర ప్రభుత్వం తక్కువ ప్రీమియం చెల్లించేలా ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. **- వరలక్ష్మి, జేడీ**

రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పిస్తాం

- కలెక్టర్ రాజకుమారి
- విజేతలకు బహుమతులు అందజేత



విద్యార్థులతో నంద్యాల కలెక్టర్ రాజకుమారి

నంద్యాల నూనెపల్లె, నవంబరు26(ఆంధ్రజ్యోతి): వ్యాసరచన, వక్తృత్వ పోటీలతో విద్యార్థులకు రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పించామని కలెక్టర్ రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో ఆమె విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించామన్నారు. ప్రతి నియోజక వర్గం నుంచి మొత్తం ముగ్గురు విద్యార్థులను ఉత్తమ ప్రతిభ ఆధారంగా ఎంపిక చేశామన్నారు. ఎంపికైన ఓ ఉత్తమ విద్యార్థి రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో అవార్డు, ప్రశంసాపత్రం పొందగా మిగిలిన ఇద్దరు విద్యార్థులకు జిల్లా స్థాయిలోనే అవార్డు, ప్రశంసాపత్రాలు అందజేశారన్నారు.

కప్పట్రాళ్ల విద్యార్థినికి సన్మానం

కర్నూలు క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కప్పట్రాళ్ల గ్రామంలోని పేద విద్యార్థిని (షైమూన్) మొదటి విడతలోనే తిరుపతి లోని వెంకటేశ్వర అగ్రికల్చర్ కాలేజీలో బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులో అర్హత సాదించింది. ఈ సందర్భంగా కప్పట్రాళ్ల గ్రామాన్ని దత్త తీసుకున్న నాటి ఎస్పీ, ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ, ఏపీ రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి డా.డి.ప్రవీణ్ బుధవారం గుంటూరులో సన్మానించి అభినందించారు. ఆకే రవికృష్ణ సహకారంతో నిరంతరం ప్రోత్సాహం, సలహాలు, సూచనలు పాటించడం ద్వారా ఎంసెట్‌లో ఉత్తమ ర్యాంకు సాధ్యమైందని విద్యార్థిని షైమూన్ తెలిపారు. తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్ పోట్లూరి రవి విద్యార్థిని షైమూన్‌ను ఫీజులు కట్టి ఇంటర్ చదివించారు. ఈ సందర్భంగా ఇంటర్‌లో మంచి మార్కులతో షైమూన్ ఉత్తీర్ణత సాధించారు. ఈ ట్రస్టు కప్పట్రాళ్ల గ్రామంలోని 5 మంది విద్యార్థులకు ఫీజులు కట్టి చదివిస్తున్నారు. ఏవో అక్బర్ బాషా, విద్యార్థిని తల్లి పాల్గొన్నారు.



విద్యార్థిని సన్మానిస్తున్న రవికృష్ణ

వెటర్నరీ కౌన్సిల్ నిర్ణయం బాధాకరం

- మార్చుకోకుంటే భారీ ఎత్తున ఆందోళన
- జేడీకి వినతి పత్రం అందించిన ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరియన్స్ ఫెడరేషన్ నాయకులు

కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పశుసంవర్ధక శాఖలోని నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరియన్స్ కేడర్లను అవమానిస్తూ వెటర్నరీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం తమకు తీవ్ర అసంతృప్తిని, ఆవేదనను మిగిల్చిందని ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నిరియన్స్ ఫెడరేషన్ జిల్లా ఛైర్మన్ జి. వెంకటేశ్వర్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ పదం తమ క్యాడర్లు వాడకూడదని, వాడే అర్హత లేదని ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించేలా పత్రికా ప్రకటనలు ఇస్తున్న రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ డా. పీవీ లక్ష్మయ్యపై చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎం చంద్రబాబుకు లేఖలు రాశామని వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం పశుసంవర్ధకశాఖ జేడీకి వినతి పత్రాలు అందజేశారు. గత ప్రభుత్వంలో పశుసంవర్ధక శాఖ అధికారుల పర్యవేక్షణలో శాఖా సహాయకులను నియమించారని, ఇప్పుడు వారివి దొంగ సర్టిఫికెట్లు అంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం విచారణ కమిటీ వేసి తప్పు చేసిన అధికారులందరినీ శిక్షించాలని డిమాండ్ చేశారు. లైఫ్ స్టాక్ అసిస్టెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు, వీఎల్‌వో వైస్ ప్రెసిడెంటు జనార్దన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎంసీ గంగన్న, ఎల్ఎస్‌ఏ అసోసియేషన్ కార్యదర్శి ఆయేశ్వరి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఆళ్లగడ్డ, నవంబరు26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతకొమ్మదిన్నె గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ముత్తలూరు గ్రామానికి చెందిన వెంకటయ్య, మహేశ్వరరెడ్డిలు ట్రాక్టలో చాగలమర్రికి వస్తుండగా చింతకొమ్మదిన్నె జాతీయ రహదారిపై లారీ అతి వేగంగా వచ్చి ట్రాక్టర్ వెనుక వైపు ఢీకొంది. దీంతో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న మహేశ్వరరెడ్డి, వెంకటయ్యలకు తీవ్ర గాయలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం 108లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్యాస్ లీకై తల్లీ కూతుళ్లకు గాయాలు

కర్నూలు క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గౌలిగేరిలో గ్యాస్ లీకై మంటలు చెలరేగి శశికళ, ఆమె కూతురు మౌనికలకు తీవ్ర గాయాలయ్యాయి. శశికళ ఇద్దరు కూతుళ్లు ఆడుకుంటూ గ్యాస్ పైపును పీకేశారు. దీంతో ఇంట్లో గ్యాస్ వ్యాపించి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తల్లి శశికళతో పాటు కూతురు మౌనికకు గాయాలయ్యాయి. వీరిద్దరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

చీటింగ్ కేసు నమోదు

కర్నూలు క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోర్ సూపర్ మార్కెట్‌లో అవకతవకలు జరిగాయని ఏరియా మేనేజర్ సురేంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ స్టోరులో శేఖర్ అనే మేనేజర్ గత కొద్ది కాలంగా పని చేస్తున్నారనీ, నగదు లావాదేవీల్లో మోసాలకు పాల్పడ్డాడనీ, తాము నిర్దేశించిన కిరాణం సరుకులు కాకుండా మిగతా సరుకులు విక్రయించి సొమ్ము చేసుకున్నాడనీ ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. కొన్ని నెలలుగా రూ.21 లక్షల మేర లావాదేవీల్లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ స్థాయి రగ్బీ జట్టు ఇదే

కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జనవరి2026లో ఢిల్లీలో నిర్వహించే 69వ జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ రగ్బీ పోటీలకు హాజరయ్యే రాష్ట్ర జట్లను జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి రాఘవేంద్ర ప్రకటించారు.

బాలుర జట్టు: శశిరాజు, ఆర్‌యు మనోజ్ కుమార్, శివయ్య (నెల్లూరు), సురేష్, ఎం.నాగన్న (కర్నూలు), గణేష్ (శ్రీకాకుళం), ఎస్.చరణ్ తేజ (చిత్తూరు), ఎం.జశ్వంత్ (ఈస్ట్ గోదావరి), బి.దుర్గాప్రసాద్ (కడప), ఎం.కౌశిక్ (గుంటూరు), తేజ (ప్రకాశం), శివధనుష్ రెడ్డి (కడప), ఎంపికయ్యారు.

బాలికల జట్టు: పి.సునంద తేజశ్రీ, లక్ష్మి గంగాభవానీ (ఈస్ట్ గోదావరి), వీర నారక్క, లాసీయా ప్రియ (అనంతపురం), కే.విశాలాక్ష్మి, షకీన్ (కర్నూలు), సుస్మిత (గుంటూరు), జి.సాక్షి (ప్రకాశం), షాలినీ (శ్రీకాకుళం), పవిత్ర (నెల్లూరు), నందిని (కృష్ణా), హేమశ్రీ (కడప) ఎంపికయ్యారు.

క్రీడల అభివృద్ధికి సహకరించాలి

- కేంద్ర మంత్రిని కలిసిన మంత్రి టీజీ భరత్

కర్నూలు అర్బన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కర్నూలులో క్రీడల అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సూఖ్ మాండవీయ్యాన్ కలిసి ఓ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి భరత్ మాట్లాడుతూ రాయలసీమకు ప్రధాన ప్రాంతీయ కేంద్రంగా, రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక, విద్యా కేంద్రంగా ఉన్న కర్నూలు, క్రీడా నైపుణ్య సమూహంగా మారడానికి బలమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. ఖేల్ ఇండియా కింద కర్నూలు జిల్లాలకు క్రీడా సామగ్రి సంబంధిత ప్రక్రియకు రూ.45.16 కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని మంత్రి కోరారు. ఇండోర్ స్పోర్ట్స్ హాల్స్, సింథటిక్స్ అథ్లెటిక్ ట్రాక్, ఫుట్ బాల్ టర్ఫ్, స్క్వాష్ కోర్ట్ అవసరమన్నారు. ఈ సౌకర్యాలు యువత ప్రతిభను పెంపొందించమే కాకుండా, స్థానిక ఉద్యోగాలను సృష్టిస్తాయని, యువతకు బలమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తాయన్నారు. వీటన్నింటిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి పేర్కొన్నారు.



కేంద్ర మంత్రితో రాష్ట్ర మంత్రి టీజీ భరత్

కమనీయం.. సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

కర్నూలు న్యూసిటీ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): నగరంలోని జమ్మిచెట్టు వద్ద లలితా పీఠంలో సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా బుధవారం వల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం కమనీయంగా సాగింది. హిందూ సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో వేదపండితులు ఈ కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు. అనంతరం స్వా మి, అమ్మవార్ల రథోత్సవాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.





కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు, భక్తులకు అన్నదానం

సైబర్ నేరాల నివారణపై అవగాహన పెంచాలి

- నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్



పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ

నంద్యాల టౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎస్పీ సునీల్ షెరాన్ అధికారులను సూచించారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు కూడా ప్రాపర్టీ కేసుల్లో రీకవరీ శాతం పెంచాలన్నారు. జిల్లాలో నేర నియంత్రణకు తీసుకోవాల్సిన శాంతి భద్రతల పట్ల ప్రాధాన్యత క్రమంలో వివరించారు. ప్రస్తుతం కేసుల్లో నిందితుల అరెస్టు, కేసు దర్యాప్తు విషయాలు వాటి పురోగతిపై ఆరా తీశారు. ఆధునిక పద్ధతులను ఉపయోగించి నేరగాళ్లను ఎలా పట్టుకోవాలో సూచనలు ఇచ్చారు. మర్డర్, సైబర్, మిస్సింగ్, ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు, పిల్లలపై అఘాయిత్యాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నేర చరిత్ర, రౌడీ షీటర్లు, అనుమాతులను ఎప్పటికప్పుడు వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. పీజీఆర్ఎస్‌కు వచ్చే కేసుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్పీ మందా జావళి, అడిషనల్ ఎస్పీ యుగంధర్‌బాబు, డీఎస్పీలు ప్రమోద్‌కుమార్, రామాంజినాయక్, శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

- ఎమ్మెల్యే జయసూర్య
- శాతనకోట గ్రామంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ
- ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

నందికొట్కూరు రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకోసం కృషి చేద్దామని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. బుధవారం మండలంలోని శాతనకోట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మంచి పరిపాలన అందించగల నాయకులు ఉన్నప్పుడే రాజ్యాంగం విలువ తెలుస్తుందన్నారు. అనంతరం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నందికొట్కూరు డివిజన్ వ్యవసాయాధికారి గిరీష్, ఏవో షేక్షావలి, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రసాదరెడ్డి, తిమ్మారెడ్డి గ్రామ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

రాజ్యాంగం దేశాభివృద్ధికి మూలస్తంభం

- మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: రాజ్యాంగం దేశాభివృద్ధికి మూలస్తంభం లాంటిదని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం రాజ్యాంగం పట్ల విధేయత, బాధ్యతతో ఉంటామని కౌన్సిలర్లు, అధికారులతో టౌన్ ప్లానింగ్ అధికారి రంగస్వామి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

- స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రంగముని, రాజనీతిశాస్త్ర విభాగ అధ్యాపకుడు రఘుపతిరెడ్డి, అధ్యాపకులు అన్వర్ హుస్సేన్, రవి, చిట్టెమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


శాతనకోటలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

ఆత్మకూరు: భారత రాజ్యాంగం నిర్మాణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయమని ఆర్డీవో నాగజ్యోతి అన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాతబస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రత్నరాధిక, కమిషనర్ రమేష్‌బాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో ఉమర్, ఎస్సై వెంకటనారాయణరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్న, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రతిభా పోటీలను నిర్వహించారు. అనంతరం బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్న, ఏపీపీ రాజేంద్రప్రసాద్, కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

నంద్యాల ఎడ్యుకేషన్: పట్టణంలో పలు కళాశాలల్లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీ రామకృష్ణా విద్యాసంస్థల్లో కళాశాలల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పద్మావతినగర్‌లోని న్యూక్లియస్ కళాశాలలో



ఆత్మకూరులో సామూహిక ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కళాశాల కరస్పాండెంట్ మురళీధర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాణ్యం: మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ ప్రియాంబుల్ పఠనం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శాంతిరాముడు, ఎండీ శివరాం, ప్రిన్సిపాల్ జయచంద్రప్రసాద్, డీన్ అశోక్ కుమార్, రత్నకుమారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని గోనవరంలో అంబేడ్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడు పిడతల దానం పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బండిఆత్మకూరు: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం సోమయాజులపల్లెలో నాయకులు వెంకటసుబ్బన్న, శివ, సుబ్బరాయుడు, ఎర్రమల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో హరి, సురేష్, హుస్సేన్ , దావీదు, భారతి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

పాములపాడు: మండల కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. మాలమహానాడు రాయలసీమ



నంద్యాలలో అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న రామకృష్ణ కళాశాల నిర్వాహకులు

అధ్యక్షుడు నల్లమల అబ్రహాం, సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు డాక్టర్ నాగన్న, ఎంఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: మండలంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పగిడ్యాల: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుమిత్రమ్మ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. అంబేడ్కరు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రతిజ్ఞ చేశారు. కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


నందికొట్కూరులో..

మోడల్ స్కూల్ విద్యార్థినికి కలెక్టర్ అభినందనలు


విద్యార్థిని అభినందిస్తున్న కలెక్టరు

పాణ్యం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : విజయవాడలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి మూడవ స్థానంలో నిలిచిన మోడల్ పాఠశాల విద్యార్థిని ఎస్. ప్రవళ్లికను కలెక్టర్ రాజకుమారి అభినందించారు. బుధవారం కలెక్టరేట్‌లో విద్యార్థినికి కలెక్టరు ధ్రువీకరణ పత్రం అందజేశారు. రాబోయే 'పది' పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. డీఈవో జనార్దన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ దినేష్‌బాబు కూడా అభినందించారు.

ఆలయ జీర్ణోద్ధరణ పనులకు భూమి పూజ

ఆత్మకూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలో గ్రామదేవతగా విరాజిల్లుతున్న సుంకులా పరమేశ్వరీ అమ్మవారి ఆలయ జీర్ణోద్ధరణ పనులకు బుధవారం భూమిపూజ చేశారు. ఆలయం శిథిలావస్థ చేరుకోవడంతో పాటు రోడ్డు దిగువన ఆలయం ఉండటంతో వర్షపునీరు చేరి భక్తులకు తీవ్ర అసౌకర్యంగా మారింది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీషిర్డీ సాయిబాబా ఆలయం, శ్రీ చౌడేశ్వరీదేవీ కల్యాణం మంటపం వారి ఆర్థిక సహకారంతో శ్రీశైలం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఆలయ జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పట్టణ పురోహితులు గరుడాద్రి సత్యనారాయణశర్మతో పాటు ఆయా ఆలయాల కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయండి

ఆత్మకూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు జరగనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం కోరారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రామ్‌నాయక్, రణధీర్, రఫీ, రవూఫ్, మంజుల, విజయలక్ష్మి, వసంతకుమారి తదితరులున్నారు.

ఐదు లే అవుట్ల క్రమబద్ధీకరణ

ఆత్మకూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలో అనధికారింగా ఉన్న ఐదు లే అవుట్లను జీవోనెం 134 ప్రకారం క్రమబద్ధీకరించినట్లు కమిషనర్ రమేష్‌బాబు బుధవారం తెలిపారు. ఆయన మా ట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిన లేఔట్ల క్రమబద్ధీకరణలో భాగంగా సిద్దేపల్లి రస్తాలోని సర్వేనంబర్ 349, 1169లో 1.4ఎకరా లు, సర్వే నంబర్ 354లో 3.65ఎకరాలు, చక్రం హోటల్ సమీపంలోని సర్వే నంబర్ 890, 893లో 1.10 ఎకరాలు, కొండా గార్డెన్‌లోని సర్వేనంబ ర్ 854లో 0.78ఎకరాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలోని సర్వేనంబర్ 816/2లో గల 2.47ఎకరాల లే అవుట్లను క్రమబద్ధీకరించామని తెలిపా రు. వీటిపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే 15రోజుల్లోగా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. సమావేశంలో టీపీవో రామకృష్ణ తదితరులున్నారు.

నేడు రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ బేస్‌బాల్ పోటీలు

నంద్యాల హస్పిటల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): 69వ రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ అండర్-17 బాల, బాలికల బేస్‌బాల్ పోటీలు ఆళ్లగడ్డ మండలం అహోబిలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శులు బి.విశ్వనాథ్, జి.ఆశాజ్యోతి తెలిపారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే ఈ పోటీలు శుక్ర, శనివారాలు కొనసాగుతాయన్నారు. ఉమ్మడి జిల్లాలల నుంచి 470మంది క్రీడాకారులు, 30మంది వ్యాయామ ఉపాధ్యాయులు, 52మంది శిక్షకులు, మేనేజర్లు పాల్గొంటారని డీఈవో జనార్దన్‌రెడ్డి తెలిపారు. జిల్లా విద్యాశాఖ, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సంయుక్త నిర్వహణలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. పోటీలకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా అహోబిలం జిల్లా పరిషత్ వ్యాయామ ఉపాధ్యాయుడు నాగేంద్ర వ్యవహరిస్తారన్నారు.

రాష్ట్ర బేస్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

నంద్యాల హస్పిటల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ అండర్-17బేస్‌బాల్ పోటీలకు పట్టణంలోని గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి గౌతం ఎంపికైనట్లు డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. విద్యార్థి ఈ నెల 27నుంచి 29వరకు ఆళ్లగడ్డ మండలం అహోబిలం జెడ్పీహైస్కూల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీల్లో పాల్గొంటాడన్నారు. విద్యార్థి గౌతంను, వ్యాయామ ఉపాధ్యాయుడు పుల్లయ్యను డైరెక్టర్ షేక్షావలిరెడ్డి అభినందించారు.

విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం ప్రారంభం

నంద్యాల ఎడ్యుకేషన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో జిల్లా విశ్రాంతి ఉద్యోగుల కార్యాలయాన్ని రిటైర్డ్ ఎంపీడీవో వెంకటరెడ్డి బుధవారం ప్రారంభించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సుబ్బారాయుడు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు సంబంధించి బకాయిలను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, బాలనాగిరెడ్డి, రామలింగారెడ్డి, పెద్దవీరప్ప, లక్ష్మీనారాయణ, ఉస్మాన్‌బాష, తిరుపతయ్య, సత్యనారాయణ, రామకృష్ణారెడ్డి, చెన్నకేశవులు,సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ కమిటీ ఎంపిక

నంద్యాల ఎడ్యుకేషన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నంద్యాల పట్టణ ఎస్ఎఫ్ఐ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఆర్ నాయక్ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా శివకుమార్, కార్యదర్శిగా సుధీర్, ఉపాధ్యక్షులుగా హర్షవర్ధన్, విజయ్, సాయికుమార్, సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

జూదరుల అరెస్ట్

మహానంది, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నందిపల్లి పొలాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. వీరి నుంచి రూ.25 వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయండి

- కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిషా

నంద్యాల టౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని నంద్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిషా అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ముందుగా 40 అంశాలతో అజెండాను చదివి వినిపించారు. ఇందులో 38 అంశాలు ఆమోదం తెలిపారు. మిగిలిన రెండు అంశాలకు సభ్యులు అభ్యంతరం తెలిపారు. ముందుగా మున్సిపాలిటీలో వాహనాల నిర్వహణకు అయ్యే ఖర్చు వివరాలు సభాదృష్టికి తీసుకురావాలని అధ్యక్షురాలు అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. 12వ వార్డు కౌన్సిలర్ పట్టణంలో కుళాయిలకు అధికంగా పన్నులు వసూలు చేస్తున్నారని తెలిపారు. దీంతో స్పందించిన చైర్‌పర్సన్ వెంటనే ఇంజినీరింగ్ విభాగం అధికారులు పనితీరు సరిగా లేదని మండిపడ్డారు. అలాంటి అధికారులపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఎంఈని ఆదేశించారు. చాలా సచివాలయాల్లో సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు తెలిపారు. చిన్నసుపత్రిలో సిబ్బంది కొరత వల్ల ఆయా ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు తెలిపారు. ప్రస్తుతానికి సిబ్బంది తీసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. సభ్యులు తెలిపిన సమస్యలంటికీ ఎంఈ గురప్ప యాదవ్ సమాధానం చెప్పి త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. సమావేశంలో కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు, మాట్లాడుతున్న చైర్ పర్సన్

రైతు సంక్షేమమే ధ్యేయం

మహానంది, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): దేశానికి వెన్నముక అయిన రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గాజులపల్లిలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన పథకాలను వివరించారు. కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్ట్ అధ్యక్షుడు బన్నూరి రామలింగారెడ్డి, తహసీల్దార్ రమాదేవి, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి, గోపవరం సొసైటీ అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి, మండల వ్యవసాయాధికారి నాగేశ్వరరెడ్డి, మహిళా నాయకురాలు శశికళారెడ్డి, మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

గడివేముల: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ మండల అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం కరిమద్దెల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. రైతులకు కరపత్రాలను పంపిణీ చేశారు. పంచసూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో


కరిమద్దెలలో రైతులకు అవగాహన కల్పిస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి


కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

టీడీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మిషనరీ డైరెక్టర్ వడ్డు లక్ష్మీదేవి, జయప్రకాష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల రూరల్: రైతుల అభ్యున్నతికి రైతన్న మీకోసం కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని నంద్యాల మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు అన్నారు. బుధవారం మండలంలోని కానాల గ్రామంలో వ్యవసాయ అధికారులు రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

బండిఆత్మకూరు: మండలంలోని నారాయణపురం, చిన్నదేవళాపురం, పెద్దదేవళాపురం, సంతజూటూరు, భోజనం గ్రామాల్లో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, నాయకులు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెలుగోడు డివిజన్ పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏవో పవన్‌కుమార్, పరమటూరు సొసైటీ సీఈవో గోపాల్, నంద్యాల జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్‌రెడ్డి, తెలుగుగంగ జిల్లా వైస్ చైర్మన్ కంచర్ల మనోహర్‌చౌదరి, కొరకంచి శంకర్, నాయకులు కృష్ణనాయక్, భాస్కర్రెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్, లింగాల వెంకటేశ్వర్లు, నారాయణ, సచివాలయ పశువైద్య, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'జలజీవన్' నిధులపై పూర్తి విచారణ చేయాలి

పాణ్యం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొగర్చేడులో జరిగిన జలజీవన్ మిషన్ నిధులపై పూర్తి విచారణ చేయాలని టీడీపీ నాయకుడు రామిరెడ్డి కోరారు. బుధవారం జేజేఎం నిధుల వినియోగంపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధు శేఖర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. 2020 అక్టోబరు 5న జేజేఎం నిధులు రూ. 5 లక్షలు గ్రామానికి మంజూరైనట్లు ఏఈ తెలిపారు. పనుల నిర్వహణకు కావాల్సిన సామగ్రికి రూ. 1. 81 లక్షలు , కూలీలకు రూ. 55 వేలు మంజూరైనట్లు తెలిపారు. ఇతర పనులకు రూ. 9,500లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గ్రామంలో దాదాపు 300లకు పైగా పంచాయతీ కొళాయిలు ఉన్నాయన్నారు. జేజేఎం కింద కొత్తగా 42 కొళాయిలు, పైపులైను వేశామన్నారు. నిధుల దుర్వినియోగం జరగలేదన్నారు. పంచాయతీ తీర్మానం మేరకే పనులు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

పగిడ్యాల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సుమిత్రమ్మ సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పొదుపు సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీడీ దాను, ఎంఈవో సుభాన్, ఏపీఎం కళావతి, పొదుపు సంఘల మహిళలు పాల్గొన్నారు.

పంట సాగుపై రైతులకు శిక్షణ

గడివేముల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రబీసీజన్‌లో ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి పెట్టాలని మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ అన్నారు. బుధవారం బిలకల గూడురులో రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు నిర్వహించి అందుకు అనుగుణంగా ఎరువులు వాడాలన్నారు. సిబ్బంది సతీష్, హార్టికల్చర్ అసిస్టెంట్ స్వర్ణలత, రైతులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రఘురామ్మూర్తి

నందికొట్కూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురామ్మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని డా.బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐటియూసీ పట్టణ నాయకులు రాముడు, హసన్, వీరస్వామి, యుగంధర్ గౌడ్, నాగేంద్ర, ముర్తుజావలి పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని, వెంటనే రద్దు చేయాలని ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, రవికుమార్, డివిజన్ సంయుక్త కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుచిత్ర, సౌభాగ్యవతి, జబివుల్లా, అమీర్ హంజా, నాగేంద్ర కుమార్,చంద్రశేఖర్, భాస్కర్ రావు,ఇస్మాయిల్ సామన్న, కరీంబాషా పాల్గొన్నారు.

సర్వేపై కేంద్ర బృందం తనిఖీ

ఆత్మకూరురూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న కుష్ఠు వ్యాధి నిర్ధారణ సర్వేపై కేంద్ర బృందం బుధవారం తనిఖీ నిర్వహించారు. వెంకటాపురం గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించారు. సర్వే రికార్డులను తనిఖీ చేశారు. సర్వే తీరుపై ఆరా తీశారు. అనుమానితులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించి మందులను పంపిణీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కేంద్ర బృందం అధికారులు డాక్టర్ శాంతారాం, డాక్టర్ మాన్సి, తివారి, రాష్ట్ర బృంద సభ్యులు డాక్టర్ దేవసాగర్, సత్యవతి, ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు నాయక్, తేజస్విని, బైర్లూటి పీహెచ్‌సీ వైద్యాధికారులు బేతంహర్ష, పవన్‌కుమార్, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

29న అయ్యప్ప స్వామి పడిపూజ


అయ్యప్ప స్వామి

ఆత్మకూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఈ నెల 29న శనివారం పడిపూజ (విళక్కి) మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి ఏడాదిలాగే ఈ సారి కూడా ఉత్సవాన్ని ఘనంగా జరిపేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాటు పూర్తి చేస్తోంది. ఉదయం ప్రత్యేక పూజలు ఉంటాయని, సాయంకాలం 7గంటలకు పదునెట్టంబడి పూజ ఉంటుందని తెలిపారు. శనివారం ఉదయం పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం నుంచి అయ్యప్పస్వామి ఆలయం వరకు గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

30న ఆధ్యాత్మిక కార్యక్రమం

నంద్యాల కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఈనెల 30న గీతాజయంతిని పురస్కరించుకొని పట్టణంలోని టెక్కె భారతమాత గుడి వీధిలోని యోగా చైతన్యకేంద్రానికి ఆధ్యాత్మిక ప్రవక్త ప్రణవానంద ప్రభుజీ రానున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రణావనంద ప్రభుజీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కీర్తనలు, ఆధ్యాత్మిక ప్రసంగం ఉంటుందని నిర్వాహకుడు రఘువంశి రామదాసు ప్రభుజీ తెలిపారు.

రైతులను మోసగించేందుకే 'రైతన్న మీ కోసం'

నందికొట్కూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం రైతులను మోసగించేందుకే రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగేశ్వరరావు ఆరోపించారు. బుధవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీపీఎం నాయకులు పక్కీర్ సాహెబ్, గోపాలకృష్ణతో కలిసి నాగేశ్వరరావు మాట్లాడారు. రైతులు పండించిన మొక్కజొన్న, మిర్చి, ఉల్లి, టమోటా, పొగాకు, వరి పటలకు కూటమి ప్రభుత్వం మద్దతు ధర కల్పించకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకు అమ్ముకుంటూ నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ఎంపీ, ఎమ్మెల్యే స్పందించి రైతు కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నిజమైన సార్థకత చేకూర్చే విధంగా అడుగులు వేయాలన్నారు. అతివృష్టి, అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో స్వామినాయుడు, రైతులు పాల్గొన్నారు.

3న బహిరంగ వేలం

నంద్యాల కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాళికాంబ చంద్రశేఖరస్వామి దేవస్థానం పరిధిలోని ఐదు షాపులను డిసెంబరు 3న బహిరంగ వేలం, అలాగే కోటవీధిలోని బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థానానికి చెందిన ఇంటిని కూడా బహిరంగ వేలం వేయనున్నట్లు ఈవో లక్ష్మీనారాయణ తెలిపారు. కాళికాంబ చంద్రశేఖరస్వామి దేవస్థానం ఆవరణలో దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రూ. ఐదు వేల డిపాజిట్ చెల్లించాలని ఈవో తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యం స్వామి షష్ఠి

నంద్యాల కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నాగులకుంట రోడ్డులో వెలసిన నాగలింగేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం సుబ్రహ్మణ్యంస్వామి షష్ఠి పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకాలు, విశేషపూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా


స్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా

ఆత్మకూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు సమీపంలోని పుల్లల చెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య సోదరుడైన సుబ్బయ్య వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సమయంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డాతో పాటు గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డిలను ఆలయ కమిటీ పెద్దలు, పత్తి ఓబులయ్య ఘనంగా సత్కరించారు. రేనాటి చంద్రుడు, తెలుగు భోజుడు పుస్తకాలను ఎమ్మెల్యే బుడ్డా ఆవిష్కరించారు. వేడుకల్లో కర్నూలు ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి చల్లా నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లయ్య
- ఘనంగా రాజ్యాంగ దినోత్సవం
- అంబేడ్కర్‌కు ఘన నివాళి

చాగలమర్రి/బనగానపల్లె, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి ఎల్లయ్య అన్నారు. బుధవారం స్థానిక కేరళ వైద్యశాలవద్దగల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బనగానపల్లె పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల హెచ్‌ఎం సుంకన్న ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

● ఆళ్లగడ్డ మండలంలోని పలు గ్రామాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జ్యోతి రత్న కుమారి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కిషోర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నూర్జాహాన్‌లు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు.

● ప్యాపిలి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, అంబేడ్కర్ సర్కిల్ దగ్గర, ఎస్సీ కాంప్లెక్స్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

● కొలిమిగుండ్ల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

● రుద్రవరంలోని సమావేశ భవనంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.

● అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని మాలమహానాడు రాయలసీమ అధ్యక్షుడు ప్రసాద్ తెలిపారు. కోవెలకుంట్ల పట్టణంలోని ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిలో జమ్మలమడుగు సర్కిల్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు.

● ఉయ్యాలవాడ మండలంలోని ఆయా గ్రామాల్లో రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు. ఆదర్శ, మాయలూరు, హరివరం గ్రామల ఉన్నత పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, షరీఫ్, రమణ, విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

● దొర్నిపాడు మండలపరిషత్ కార్యాలయంలోఎంపీడీవో సావిత్రి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

● అవుకు పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మల్లీశ్వరి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

● సంజామల మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులతో ఎంపీడీవో ప్రతిజ్ఞ చేయించారు.

● శిరివెళ్ల మండలంలోని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ ఇంద్రావతి, వైస్ ప్రిన్సిపాల్ జనార్ధనుడు, అధ్యాపకులు విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.

● డోన్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నెహ్రూ నగర్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ తోగాట సురేష్‌బాబు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

● బేతంచెర్ల పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో అధికారులు, సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.



ఉయ్యాలవాడలో అంబేడ్కర్ వేషధారణలో ఉపాధ్యాయుడు పిచ్చుక బాబు



డోన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ప్యాపిలిలో..



చాగలమర్రి, కొలిమిగుండ్లలో అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న దళిత సమాఖ్య నాయకులు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



బనగానపల్లెలో..



ఆళ్లగడ్డలో..



యర్రగుంట్ల డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

సర్వే వేగవంతం చేయండి: పీడీ



ఇంటి మ్యాప్‌లను పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ హరిగోపాల్

దొర్నిపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన పథకం కింద చేపట్టిన ఇంటి నిర్మాణ సర్వేను ఈనెల చివరి లోపు పూర్తి చేయాలని పీడీ హరిగోపాల్, డీఈ విజయబాబు సూచించారు. బుధవారం మండలంలోని దొర్నిపాడు గ్రామంలో ఆవాజ్‌యాప్ సర్వేను పరిశీలించారు. అనంతరం దొర్నిపాడు గ్రామంలో ఇంటి నిర్మాణాలను సర్వే చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సావిత్రి, ఏఈ బ్రహ్మయ్య, ఇంజనీర్ అసిస్టెంట్ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై హర్షం



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

బనగానపల్లె, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో టీడీపీ నాయకులు, బనగానపల్లె పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, మిట్టపల్లె సర్పంచ్ తులసిరెడ్డి విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కృషి ఎనలేనిదని అన్నారు. కార్యక్రమంలో భానుముక్కల సొసైటీ అధ్యక్షుడు అత్తార్ అబ్దుల్ కలాం, రాయలసీమ సలాం, అహమ్మద్‌హుసేన్, అల్తాఫ్ హుసేన్, గౌండా బాబు పాల్గొన్నారు.

మంత్రి బీసీకి ధన్యవాదాలు



మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారెడ్డి

కోవెలకుంట్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): బనగానపల్లెను రెవెన్యూ డివిజన్‌గా మార్చడానికి కృషి చేసిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి మండల టీడీపీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గడ్డం రామక్రిష్ణరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు అమడాల మద్దిలేటి, రమణయ్యలు మాట్లాడారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మండల ప్రజల కష్టాలను గుర్తించి సీఎం చంద్ర బాబుతో మాట్లాడి బనగానపల్లె రెవెన్యూ డివిజనుగా ఏర్పాటుకు కృషి చేశారన్నారు. గుంజలపాటి సుబ్బారెడ్డి, కంపమల్ల సురేశ్‌రెడ్డి, అమడాల బాలచెన్నయ్య, కంపమల్ల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ భవనానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న భూమిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి

రుద్రవరం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని డి.కొట్టాల గ్రామంలో బుధవారం పంచాయతీ కార్యాలయానికి అధికారులు, టీడీపీ నాయకులు భూమి పూజ నిర్వహించారు. రూ.32 లక్షలతో నిర్మిస్తున్న ఈ భవనానికి టీడీపీ మండల కార్యదర్శి భూమిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ఆరుసెంట్ల స్థలాన్ని ఉచితంగా అందజేశారు. దివంగత భూమిరెడ్డి పెద్దసుబ్బారెడ్డి, ఈరమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఆయన భూమిని విరాళంగా కేటాయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, తహసీల్దారు ధోని ఆల్‌ఫ్రెడ్, పీఆర్ ఏఈ కమాల్‌సాబ్, పంచాయతీ కార్యదర్శులు పాములేటి, ఉపేంద్ర, వీఆర్వో అంకాలయ్య, టీడీపీ మండల కన్వీనర్ రంగనాయకులు, నాయకులు నాగిరెడ్డి, చంద్రశేఖర్, వార్డు మెంబరు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ

అవుకు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): విద్యలో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు ప్రతి ఏటా స్కాలర్‌షిప్ అందిస్తున్నట్లు బలిజ సంఘం ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయంలో విద్యలో ప్రతిభ కనబరుస్తున్న 27 మంది విద్యార్థులకు రూ. 1.20లక్షల నగదును స్కాలర్‌షిప్ రూపంలో బలిజ సంఘం నాయకులు అంద జేశారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు దంతెల రమణ, కోనేటి వెంకటేశ్వర్లు, పెద్దస్వామి, కృష్ణకుమార్, మురళి, అరవింద్, పుల్లన్న, జయన్న పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఏడీఏ

ఉయ్యాలవాడ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఏడీఏ సుధాకర్ అన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం పడిగెపాడు గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి రైతుల వివరాలు సేకరించి, వ్యవసాయంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ పద్ధతులు, సాగుపై ఆర్‌ఏఆర్‌ఎస్ శాస్త్రవేత్తలు కవిత, రవిప్రకాష్‌రెడ్డి, రమాదేవిలు రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకుడు కూడాల నారాయణరెడ్డి, వీఆర్వో దాదా, ఎంపీఈవో ప్రసాద్ ఉన్నారు.

సంజామల: కొత్త వంగడాల సాగుతో రైతులు అధిక లాభాలను గడించవచ్చని ఏఈవో వెంకటేశ్వర రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నొస్సం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన రైతన్న మీ కోసం కార్యక్రమంలో రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు రాసిన లేఖ చదివి వినిపించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గాధంశెట్టి వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ హరిరామ్ పాల్గొన్నారు.

ప్యాపిలి: అరటి సాగులో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలని ఉద్యానవశాఖ అధికారి కళ్యాణి సూచించారు. బుధవారం మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అరటి సాగుపై తీసుకోవాల్సి జాగ్రత్తలను ఆమె వివరించారు.



రైతులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఏడీఏ, శాస్త్రవేత్తలు

చాగలమర్రి: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఏవో రంగనేతాజీ అన్నారు. బుధవారం మండలంలోని డి.వనిపెంట, కొత్తపల్లె, శెట్టివీడు, చాగలమర్రి గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహి ంచారు. రైతుల ఇళ్లకు వద్దకు వెళ్లి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గుత్తినరసింహులు, మాజీ జెడ్పీటీసీ రామసుబ్బయ్య, ఏఈవోలు, టీడీపీ నాయకులు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్లను రద్దు చేయాలి: సీఐటీయూ



రాస్తారోకో నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

బేతంచెర్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య జిల్లా నాయకురాలు శేభారాణి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పాతబస్టాండులో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాజా బాషా, సాదిక్ హుశేన్, రామకృష్ణ, భాస్కర్ స్వామి నాయుడు, జలీల్, హమాలీ, నరసింహ, లక్ష్మి నారాయణ, శేఖర్, కుళాయి, మరియమ్మ, కమలమ్మ, మద్దయ్య జ్ఞానరత్నమ్మ, జమ్మక్క నాగరాజు, నాగముని మహేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

బనగానపల్లె, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఇంటర్ చదువుతున్న తస్లీమ్ అనే విద్యార్థిని పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయిలో జరిగిన వక్తృత్వ పోటీల్లో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవడంతో ఆమెను. ఎస్పీ సునీల్ షరాన్ బుధవారం సత్కరించారు. బనగానపల్లెకు చెందిన ఇంటర్ విద్యార్థి తస్లీమ్ జిల్లాలోనే ప్రథమ బహుమతి జిల్లా ఎస్పీ చేతులమీదుగా రూ.5వేలు నగదు అందుకొని సత్తా చాటింది. దీంతో ఆ విద్యార్థిని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సునీల్ షరాన్ , పోలీస్ సిబ్బంది అభినందించారు.

ప్యాపిలి: రాజ్యాంగ దినోత్సవాన్ని పురష్కరిం చుకొని బుధవారం డోన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీల్లో స్థానిక కేజీబీవీకి చెందిన పదో తరగతి విద్యార్థిని లాస్య ప్రతిభ కనపరచి రెండో స్థానంలో నిలిచింది. ఈ మేరకు నంద్యాలలో కలెక్టర్ రాజకుమారి గణియా చేతు ల మీదుగా విద్యార్థినికి జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పాల దినోత్సవం

బనగానపల్లె, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో శ్వేత విప్లవ పితామహుడిగా ప్రఖ్యాతి పొందిన డాక్టర్ వర్గీస్ కురియన్ జయంతిని పురస్కరించుకొని బుధవారం జాతీయ పాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా టంగుటూరు శీనయ్య, హైదర్‌ల ఆధ్వర్యంలో రోగులకు, పాలు, బ్రెడ్లు బనగానపల్లె ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ ఉమాదేవి డాక్టర్ శైలజల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు షబానా, నాయక్, ప్రశాంతి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

బేతంచెర్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబాపురం గ్రామానికి చెందిన చింతమాను రాజేశ్వరి (19) అనే యువతి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందిందని ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అంబాపురం గ్రామానికి చెందిన నారాయణ కూతురు రాజేశ్వరిని తల్లి ఇంటి పనులు సరిగ్గా చేయడం లేదని మందలించిందని, మనస్తాపానికి గురై ఈ నెల 22న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చికిత్స నిమిత్తం రాజేశ్వరిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతి చెందినట్లు ఏఎస్ఐ తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్



కేక్ కట్ చేస్తున్న పాస్టర్ శ్రీదేవి

కొలిమిగుండ్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని మదనంతపురం గ్రామంలోని సీఎస్ఐ చర్చిలో సెమీ క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా చర్చిని అందంగా అలంకరించారు. కొలిమిగుండ్ల మండల రెవరెండ్ పాస్టర్ శ్రీదేవి కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవులు చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. సంఘ పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి

కోవెలకుంట్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అందరి సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో వరప్రసాద్ రావు అన్నారు. బుధవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో పొదుపు మహిళలు, బుక్‌కీపర్లకు పచ్చదనం పరిశుభ్రతపై ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వర ప్రసాదరావు, డిప్యూటీ ఎంపడీవో ప్రకాశ్‌నాయుడు హాజరై మాట్లాడారు.

పచ్చదనం, పరిశుభ్రత అందరి బాధ్యత

చాగలమర్రి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పచ్చదనం, పరిశుభ్రత అందరి బాధ్యతని ఎంపీడీవో తాహిర్‌హుసేన్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శ్రీకాళహస్తికి చెందిన రాష్ట్ర శిక్షకులు నాగేశ్వరరావు, సుజాత ఆధ్వర్యంలో పొదుపులక్ష్మి మహిళ సభ్యులు, వీవోఏలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఏవో రాజేంద్రప్రసాద్, ఏపీఎం నాగమ్మ పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్‌కు ప్రాధాన్యం

కొలిమిగుండ్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర రెడ్డి, ఎంపీడీవో దస్తగిరిబాబు అన్నారు. బుధవారం కొలిమిగుండ్ల గ్రామ పంచాయితీకి మంజూరైన నూతన ట్రాక్టర్‌ను మూలే రామేశ్వర రెడ్డి ప్రారంభించారు. డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, సర్పంచ్ జినుగు శివరాముడు, టీడీపీ నాయకులు బాలిరెడ్డి, రాందాస్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

కొలిమిగుండ్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీడీవో దస్తగిరి బాబు, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. బుధవారం మండలంలోని తోళ్లమడుగు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

ఆళ్లగడ్డ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పర్యవరణాన్ని పరిరక్షించాలని ఎస్ఐ నగీన అన్నారు. బుధవారం వృక్ష యజ్ఞం సేవా సమితి వ్యవస్థాపకురాలు లావణ్య ఆధ్వర్యంలో పట్టణం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ నగీన పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.

జడ్పీ ఉన్నత పాఠశాలలో మాక్ పార్లమెంట్



మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న విద్యార్థులు

బనగానపల్లె, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని కైప జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మాక్ పార్లమెంట్‌పై విద్యార్థులకు హెచ్‌ఎం కిరణ్‌కుమా ర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. పార్లమెంట్‌లో సభ్యుల సంఖ్య, లోక్‌సభ, రాజ్యసభలో సభ్యుల నియామకాల గురించి, లోక్‌సభ స్పీకర్ నియామకం గురించి, ఉపరాష్ట్రపతి రాజ్యసభలో ఎలా వ్యవహరిస్తారు అన్న విష యాలు వివరించారు. ప్రధానమంత్రి, ప్రతిపక్షాలు ఎలా వ్యవహరిస్తాయన్న విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రఘునాథ్, ఖాన్, హరినాథ్‌గౌడ్, షాదిత్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో మాక్ అసెంబ్లీ

రుద్రవరం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు మాక్ అసెంబ్లీపై అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు తెలిపారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, మంత్రులు ఎలా సంభాషిస్తారన్న అంశాలను విద్యార్థులకు వివరించారు.

డోన్ రూరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని విద్యార్థులు వీక్షించారు. ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్ర్కీన్‌లో మాక్ అసెంబ్లీని విద్యార్థులు వీక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దొర్నిపాడు: స్థానిక జడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సీవీ రమణ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాక్ పోలింగ్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, పుస్తకలేఖనం, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించారు. అనంతరం పార్లమెంట్ విలువలపై విద్యార్థుల తో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో సావిత్రి, ఎంఈవో మనోహర్‌రెడ్డిలు విద్యార్థులకు చట్టాలపై, ఓటు హక్కుపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరకట్న నిర్మూలనకు కృషి చేయాలి

బనగానపల్లె, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): వరకట్న నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బనగానపల్లె సివిల్‌కోర్టు న్యాయాధికారి ప్రతిమ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరకట్న నిర్మూలన, న్యాయదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. న్యాయాధికారి ప్రతిమ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలు కల్పించిందన్నారు. ప్రిన్సిపాల్ లలిత, అధ్యాపకులు మహమ్మద్‌గౌస్, ఎస్ఐ కల్పన, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సర్వేను పూర్తి చేయండి

కోవెలకుంట్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో జరుగుతున్న ఓటరు జాబితా సర్వేను త్వరగా పూర్తి చేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తహసీల్దారు కార్యాల యంలో తహసీల్దారు పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే బీఎల్‌వోల సమావే శానికి ముఖ్యఅతిథిగా రాంభూపాల్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మి, మండల సర్వేయర్ వీరన్న, వీఆర్వోలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

బాలికల విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

చాగలమర్రి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బాలికల విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని నంద్యాల డిప్యూటీ డీఈవో శంకరప్రసాద్ అన్నారు. బుధవారం చాగల మర్రి బాలికోన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శివలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టుకొమ్మ

ఇబ్బందుల్లో వాహనదారులు



రుద్రవరం - నాగులవరం మధ్య రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టుకొమ్మ

రుద్రవరం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని రుద్రవరం, నాగలవరం గ్రామాల మధ్య ఉన్న ఆర్‌అండ్‌బీ రహదారికి అడ్డంగా మంగళవారం రాత్రి చెట్టు కొమ్మ విరిగి పడింది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు.